RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

Published at Karimnagar circulated in : Telangana సంపుటి : 04 సంచిక :89 ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్ ఆదివారం 1-03 -2026 పేజీలు -6 వెల: రూ. 05.00

## మీ ప్రభుత్వంపై తిరగబడండి

- మీకు అండగా మా సైనిక శక్తి ఉంటుంది
- ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం




వాషింగ్టన్, ఫిబ్రవరి 28 అక్షర వేదం

అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. -మిగతా 2 లో

## ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడి

- స్కూలుపై బాంబు దాడి.. 50 మందికి పైగా విద్యార్థులు మృతి
- దక్షిణ ఇరాన్‌లో 70 మంది మరణం
- తిప్పికొడుతున్న ఇరాన్..
- యుఎస్ స్థావరాలే లక్ష్యంగా క్షిపణులు ప్రయోగం
- తాజా పరిస్థితులపై రష్యా ఆగ్రహం



దుబాయ్ ఫిబ్రవరి 28 అక్షర వేదం

మధ్యప్రాచ్యంలో యుద్ధవాతావరణం నెలకొన్నది. ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా సేనలు శనివారం పెద్ద ఎత్తున విరుచుకుపడ్డాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగినట్టు తెలుస్తోంది. -మిగతా 2 లో

## భారత్‌పై యుద్ధ ప్రభావం?

- అంతర్జాతీయ ఉద్రిక్తతలతో ముడి చమురు ధరలపై ఒత్తిడి
- గల్ఫ్ ప్రాంత అస్థిరత సరఫరా అంతరాయం భయం
- ముడి చమురు పెరిగితే పెట్రోల్ ధరలు వెంటనే పెరుగుతాయా?
- రూపాయిడాలర్ మారకం, పన్నుల ప్రభావం ఎంత?
- ఇంధన ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణ ముప్పు
- ప్రభుత్వ చర్యలపై ఆధారపడే తుది నిర్ణయం




న్యూఢిల్లీ

మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో ప్రపంచ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభావం చూపుతాయా? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. భారత్ తన అవసరాలకు సరిపడే ముడి చమురులో దాదాపు 80‹85 శాతం వరకు దిగుమతులపైనే ఆధారపడుతుంది. అందువల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు పెరిగితే, దాని ప్రభావం దేశీయ ఇంధన ధరలపై పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. యుద్ధం లేదా భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగినప్పుడు చమురు సరఫరాపై అనిశ్చితి ఏర్పడుతుంది. ముఖ్యంగా గల్ఫ్ దేశాలు ప్రపంచ చమురు సరఫరాలో కీలక పాత్ర పోషిస్తాయి. అక్కడ పరిస్థితులు అస్థిరంగా మారితే: సరఫరా అంతరాయం భయం పెరుగుతుంది. రవాణా మార్గాల భద్రతపై అనుమానాలు రేకెత్తుతాయి. బీమా ఖర్చుల పెరుగుదల అనివార్యమవుతుంది. ట్రేడింగ్ మార్కెట్‌లో ఊహాగానాలు ఊపందుకుంటాయి.ఇన్ని కారణాల వల్ల ముడి చమురు ధరలు ఒక్కసారిగా ఎగసిపడే అవకాశం ఉంది.భారత్‌లో వెంటనే పెట్రోల్ ధరలు పెరుగుతాయా, -మిగతా 2 లో

## ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రతి ఎన్నికల్లోను ప్రజలు అండగా ఉన్నారు

- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్

ప్రతిప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే



హైదరాబాద్, ఫిబ్రవరి 28 అక్షర వేదం

సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన -మిగతా 2 లో



## ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం


- టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర
- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది
- ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 28 అక్షర వేదం

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /- ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/- పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. -మిగతా 2 లో

## టీ20 వరల్డ్‌కప్ నుంచి పాకిస్తాన్ ఎలిమినేట్..

- చెమటలు పట్టించిన శ్రీలంక, సెమీస్‌కు న్యూజిలాండ్!
- శ్రీలంకను 147లోపు కట్టడి చేయడంలో పాక్ విఫలం
- 20 ఓవర్లలో 207 పరుగులు చేసిన శ్రీలంక
- నెట్‌రన్‌రేట్ కారణంగా టోర్నీ నుంచి నిష్క్రమించిన పాక్
- ఆఖరి మ్యాచ్‌లోనూ 6 పరుగుల తేడాతో ఓడిన శ్రీలంక




న్యూఢిల్లీ

ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ సూపర్ 8 గ్రూప్ నుంచి ఏ జట్టు సెమీస్‌కు చేరుతుందని అందరూ టెన్షన్ పడ్డారు. ఇంగ్లండ్ వరుస విజయాలతో సెమీఫైనల్‌లో అడుగుపెట్టగా.. రెండో జట్టు న్యూజిలాండా, పాకిస్తానా అని అందరూ టెన్షన్‌లో మునిగిపోయారు. పల్లెకెలె వేదికగా జరిగిన మ్యాచ్ పాకిస్తాన్ భారీ స్కోర్ సాధించి కేవలం 6 పరుగుల తేడాతో విజయం సాధించినప్పటికీ, నెట్‌రన్‌రేట్ కారణంగా టోర్నీ నుంచి ఎలిమినేట్ అయింది. న్యూజిలాండ్, పాక్ పాయింట్లలో సమానంగా ఉన్నప్పటికీ నెట్‌రన్‌రేట్ కారణంగా కివీస్ సెమీస్‌లో అడుగుపెట్టింది.పల్లెకెలె వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక జట్టు బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కి దిగిన పాకిస్తాన్ జట్టు విధ్వంసం సృష్టించింది. ఓపెనర్లు షాహిబ్‌జాదా ఫర్హాన్ - ఫఖర్ జమాన్ రికార్డు స్థాయిలో తొలి -మిగతా 2 లో

## 41 మంది ఐఏఎస్‌లకు కేంద్రంలో సెక్రటరీ హోదా

- ఆమోదించిన క్యాబినెట్ నియామకాల కమిటీ
- తెలంగాణ కేడర్‌లో సంజయ్‌కుమార్‌కు కూడా..

హైదరాబాద్,

దేశంలోని పలు రాష్ట్రాల కేడర్‌లలో పనిచేస్తున్న ఐఏయ్‌సలకు వారి హోదాను పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. 41 మంది ఐఏఎస్‌లకు (1990-1995 బ్యాచ్) సెక్రటరీ హోదా కల్పిస్తూ క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఆ వివరాలను సంబంధిత తౌధికారులకు తెలుపుతూ సమాచార పత్రాన్ని శనివారం పంపింది. ఇందులో భాగంగా తెలంగాణ కేడర్‌లో ఉన్న




ఐఏయస్ సంజయ్‌కుమార్‌కు కూడా కేంద్రంలో సెక్రటరీ స్థాయి హోదా దక్కింది. ప్రస్తుతం సంజయ్‌కుమార్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు




## డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైన టీమిండియా

- వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ సిద్ధం
- నేడు కోల్‌కతా వేదికగా వెస్టిండీస్‌తో మ్యాచ్
- గెలుపే ప్రధాన లక్ష్యంగా బరిలోకి ఇరు జట్లు

కోల్‌కతా

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైంది. తమ ఆఖరి సూపర్-8 పోరులో భాగంగా నేటి(ఆదివారం) రాత్రి కోల్‌కతా వేదికగా జరిగే మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్లకు ఈ మ్యాచ్ క్వార్టర్ ఫైనల్ లాంటిది. ఇందులో గెలిచిన జట్టు సెమీస్ చేరనుండగా.. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. -మిగతా 2 లో

## టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటు

### ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి



- విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు
- కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గం
- పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం
- సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

హైదరాబాద్ ఫిబ్రవరి 28 అక్షర వేదం

ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. -మిగతా 2 లో



## కేన్సర్ అరికట్టడమే లక్ష్యం

- హెచ్‌పివి టీకా డ్రైవ్‌ను ప్రారంభించిన ప్రధాని మోడి

రాజస్థాన్

కేన్సర్ అరికట్టడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా బాలికలకు అందజేసే హెచ్‌పివి టీకా కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. రాజస్థాన్ అజ్మీర్‌లోని కయాద్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 14 సంవత్సరాల బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పివి టైప్ 16, 18తో పాటు టైప్ 6, 11 రకాల నుంచి ఇది రక్షణ కల్పించనున్నట్లు కేంద్రం వివరించింది. ఈ డ్రైవ్ ప్రారంభం కావడంతో హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రారంభించిన 160 కంటే ఎక్కువ దేశాల్లో స్థానం పొందింది. ఈ డ్రైవ్‌లో భాగంగా 9.84 లక్షల మంది బాలికలకు టీకాలను వేయనున్నట్లు మహారాష్ట్ర తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న 14 ఏళ్ల బాలికలందరికీ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (పిహెచ్‌సిలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, డిస్ట్రిక్ట్, సబ్ డిస్ట్రిక్ట్ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రులలో ఒకే మోతాదులో ఉచితంగా వేస్తారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ పేర్కొంది.




## బద్ధ శత్రువులుగా ఒకనాటి మిత్రులు

- 1979కి ముందు ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య స్నేహం..
- ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవంతో మారిన పరిస్థితి
- ఇజ్రాయెల్‌ను శత్రువుగా ప్రకటించిన ఇరాన్
- ఇరాన్‌తో తన మనుగడకే ముప్పు ఉందని ఇజ్రాయెల్ భావన

న్యూఢిల్లీ,

ఇజ్రాయెల్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న శత్రుత్వం పశ్చిమాసియాను మరోసారి తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. ఇరాన్‌ను అణచివేసేందుకు ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరుతో అమెరికా, ఆపరేషన్ రోరింగ్ లయన్ పేరుతో ఇజ్రాయెల్ శనివారం నుంచి దాడులు మొదలుపెట్టాయి. ఇరాన్ కూడా ప్రతి దాడులు చేస్తోంది. అయితే, ఈ దేశాల మధ్య మొదటి నుంచి శత్రుత్వం లేదు. -మిగతా 2 లో

## మీ ప్రభుత్వంపై తిరగబడండి




మొదటి తరువాయి

ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విముక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ
కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళ్లల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.

## భారత్‌పై యుద్ధ ప్రభావం?

మొదటి తరువాయి

అనేది ప్రస్తుతం భయం కలిగిస్తోన్న సందేహం. పెట్రోల్, డీజిల్ ధరలు నేరుగా ముడి చమురు ధరలకే పరిమితం కావు. రూపాయి c డాలర్ మారకం విలువ అనేవి వాటిపై ప్రభావం చూపే అంశాలు అవేకాక, కేంద్ర, రాష్ట్ర పన్నులు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ధరల విధానం, ప్రభుత్వం తీసుకునే ధర నియంత్రణ నిర్ణయాలు, ముడి చమురు ధరలు పెరిగినా, ప్రభుత్వం పన్నుల్లో సర్దుబాటు చేస్తే వినియోగదారులపై భారం తగ్గే అవకాశం ఉంది. అయితే అంతర్జాతీయంగా ధరలు నిరంతరం పెరిగితే, దేశీయంగా కూడా పెట్రోల్, డీజిల్ రేట్లు పెరగడం అనివార్యం కావచ్చని ఆర్థిక నిపుణుల అంచనా. ఇంధన ధరల పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపుతుంది. రవాణా ఖర్చులు పెరిగితే సరుకుల ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పన్నుల తగ్గించవచ్చు. వ్యూహాత్మక చమురు నిల్వలను వినియోగంలోకి తేవచ్చు.పెట్రోల్ ధరల పెరుగుదల కేవలం వాహనదారులకే కాకుండా, మొత్తం ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. రవాణా, వ్యవసాయం, తయారీ రంగాల్లో ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ఒత్తిడి ఏర్పడుతుంది. ప్రస్తుతం యుద్ధ పరిస్థితుల ప్రభావంతో అంతర్జాతీయ చమురు మార్కెట్లు ఆందోళనలో ఉన్నప్పటికీ, భారత్‌లో పెట్రోల్ ధరలు వెంటనే పెరుగుతాయా లేదా అన్నది ప్రభుత్వ విధానాలపై ఆధారపడి ఉంటుంది. అయితే ఉద్రిక్తతలు దీర్ఘకాలం కొనసాగితే ఇంధన ధరల పెరుగుదల అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటు

మొదటి తరువాయి

అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

## బద్ధ శత్రువులుగా ఒకనాటి మిత్రులు



మొదటి తరువాయి

కొన్ని దశాబ్దాల క్రితం ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ సంబంధాలు మామూలుగానే ఉండేవి. ఒకరకంగా చెప్పాలంటే ఈ దేశాలు నాడు మంచి మిత్రులు. 1979కి ముందు ఇరాన్‌ను పాలించిన రాజు మొహమ్మద్ రెజా షా పహ్లావీ.. ఇజ్రాయెల్, అమెరికాతో మంచి సంబంధాలు నెలకొల్పారు. నాడు ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్ క్షిపణులను అభివృద్ధి చేసే కార్యక్రమం కూడా చేపట్టింది. ఈ రెండు దేశాల మధ్య మంచి వాణిజ్య సంబంధాలుండేవి. ఇరాన్ రాజుకు అమెరికా నుంచి అన్ని విషయాల్లో మద్దతు లభించేంది.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడి

మొదటి తరువాయి

దక్షిణ ఇరాన్‌లోని మినాబ్‌లో ఉన్న ప్రాథమిక బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 50 మందికి పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇక్కడి హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లో మృతుల సంఖ్య 70కి చేరుకుందని అక్కడి అధికారులు చెప్పారు. 90 మందికి పైగా గాయాలయ్యాయని తెలిపారు. ఇరాన్ కూడా ఇజ్రాయిల్-అమెరికా సేనలకు ధీటుగా బదులిస్తోంది. ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఎదురు దాడులు చేస్తోంది. 70 ఖండాంతర క్షిపణులను ఇరాన్ ప్రయోగించింది. కువైట్, ఖతార్, యూఏఈ, జోర్డాన్ వంటి పది గల్ఫ్ దేశాలలోని ఇజ్రాయిల్, అమెరికా స్థావరాలపై క్షిపణులు ప్రయోగించింది. ఇరాన్ నాయకత్వంపై తిరుగుబాటు చేయాలని, ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆ దేశ ప్రజలను రెచ్చగొట్టారు. ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ కార్యాలయాలను లక్ష్యంగా చేసుకొని తొలి దాడులు జరిగాయి. కెర్మన్‌షా, క్వమ్, ఇస్ఫహాన్, తబ్రిజ్, కరజ్‌లోని సైనిక స్థావరాలు, అలాగే దక్షిణాన ఉన్న కెనరాక్‌లోని నౌకాదళ స్థావరంపై దాడులు జరిగాయి. కుర్దిష్ ప్రాంతంలోని కమ్యరాన్ నగరంలో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) స్థావరంపై కూడా బాంబు దాడి జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాలలో దాడులు జరుగుతున్నాయని, రాజధాని టెహ్రాన్‌లోని నివాస భవనాలు, దుకాణాల నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయని ఇరాన్ మీడియా తెలిపింది.

**సురక్షిత ప్రాంతానికి ఖమేనీ?**

ఇజ్రాయిల్-అమెరికా దాడుల తర్వాత 86 సంవత్సరాల ఖమేనీని ఇరాన్ సేనలు సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు తెలుస్తోంది. ఆయన బంకర్‌లోకి వెళ్లినట్టు సమాచారం. క్షిపణి లాంఛర్లు సహా వందలాది ఇరాన్ సైనిక లక్ష్యాలపై దాడి చేశామని ఇజ్రాయిల్ సైన్యం చెప్పుకుంది. టెహ్రాన్ సమీపంలోని నర్మక్‌లో ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదినెజాబ్ నివసిస్తున్న ఇంటి పైనా దాడి జరిగింది.

# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి తరువాయి

మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి..
పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి.. సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్ర భ ు త్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి.. మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.. జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే..జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి.
మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి ఈ కార్యక్రమం లో పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు..
ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

# ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి తరువాయి

ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో




నిర్ణయించబడిన ఆయిల్ పామ్ గెలల ధరను ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇవ్వాల్సిరావడంతో అక్కడ పామ్ ఆయిల్ రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతున్నదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటి వరకు 2.90 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగిందని, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి 1,07,400 ఎకరాలలో 33500 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టరని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు కోసం 456 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. వచ్చే సంవత్సరంలో మరో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం 68,600 ఎకరాల నుండి ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి జరుగుతున్నదని అన్నారు. రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించెందుకు ఏకరాకు రూ 50918/- రాయితిని నాలుగు సంవత్సరాల కాలానికి ఇవ్వడం జరుగుతున్నదని, దీర్ఘకాలిక లాభాల నుండి ఆయిల్ పామ్ సాగు కోసం రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని మంత్రి కోరారు.

# టీ20 వరల్డ్‌కప్ నుంచి పాకిస్తాన్ ఎలిమినేట్..

మొదటి తరువాయి

వికెట్‌కు 176 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. షాహిబ్‌జాదా ఫర్హాన్ సెంచరీ చేయడంతో పాక్ 250 వరకు పరుగులు చేస్తుందని అందరూ అనుకున్నారు. ఫఖర్ జమాన్ అవుటైన తర్వాత పాక్ వెంటవెంటనే వికెట్లు కోల్పోవడంతో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 212 పరుగులు మాత్రమే చేయగలిగింది.పాక్ నిర్దేశించిన 213 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక జట్టు మ్యాచ్ ఓడిపోయినప్పటికీ దీటుగా ఆడి పాకిస్తాన్‌ను టీ20 వరల్డ్‌కప్ నుంచి నిష్క్రమించేలా చేసింది. ఈ మ్యాచ్‌లో శ్రీలంకను 147 పరుగుల లోపు కట్టడి చేస్తేనే పాక్ సెమీ ఫైనల్‌కు అర్హత సాధించేది. కానీ పవన్ రత్నాయకే అటాకింగ్ బ్యాటింగ్‌తో హాఫ్ సెంచరీ చేసి పాక్ సెమీస్ ఆశలపై నీళ్లు చల్లాడు. ఆఖర్లో దాసున్ శనక సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. ఆల్‌మోస్ట్ శ్రీలంక గెలిచిందని అందరూ అనుకున్నారు. లంక 20 ఓవర్లలో 207/6 పరుగులు చేయడంతో 6 పరుగుల తేడాతో





ఓటమిపాలయ్యింది. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన లంక ఆరంభంలోనే పాతుమ్ నిస్సంక వికెట్ కోల్పోయింది. నిస్సంక అవుటైనా మరో ఓపెనర్ కమిల్ మిషారా మాత్రం అద్భుతంగా ఆడాడు. అయితే, అబ్రార్ అహ్మద్ వేసిన స్టన్నింగ్ బంతికి పవర్ ప్లే లోనే వికెట్ కోల్పోయాడు. 15 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్సర్‌తో 26 పరుగులు చేసి అవుటయ్యాడు. దాంతో 33 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది.చరితా అసలంక 18 బంతుల్లో 1 ఫోర్లు, రెండు సిక్సర్లతో 25 పరుగులు చేసి అవుటయ్యాడు. అసలంక అవుటైన తర్వాత కమిందు మెండిస్, జనిత్ లియానగే వెంటవెంటనే వికెట్లు కోల్పోయింది. దాంతో శ్రీలంక 101 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. దాంతో అందర్నీలో టెన్షన్ మొదలైనా.. పవన్ రత్నాయకే కెప్టెన్ దాసున్ శనకతో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. దాంతో పాకిస్తాన్ 147 పరుగులలోపే శ్రీలంకను కట్టడి చేయలేకపోయింది. పవన్ రత్నాయకే 37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 58 పరుగులు చేసి అవుటయ్యాడు. దాసున్ శనక కెప్టెన్ ఇన్నింగ్స్‌తో కేవలం 31 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్సర్లతో 76 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. దాంతో శ్రీలంక జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక కేవలం 6 పరుగుల తేడాతోనే ఓటమిపాలయింది. ఈ మ్యాచ్‌లో పాక్ గెలిచినప్పటికీ నెట్ రన్‌రేట్ అధికంగా ఉన్న న్యూజిలాండ్ జట్టు సెమీఫైనల్‌లో అడుగుపెట్టింది.

# డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైన టీమిండియా

మొదటి తరువాయి

ఇరు జట్లు గెలుపే లక్ష్యంగా సిద్ధమవుతున్నాయి.గత టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత ఇరు జట్లు ఒక్కసారి కూడా తలపడలేదు. ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో టీమిండియాను చివరిసారిగా ఓడించిన ఏకైక జట్టు కూడా వెస్టిండీస్. 2023 ఆగస్టులో భారత్‌పై విండీస్ టీ20 సిరీస్ గెలిచింది. అనంతరం భారత్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. గత మూడేళ్లుగా ఇరు జట్లలో చాలా మార్పులు జరిగాయి. భారత్ బలం రెట్టింపు అవ్వగా.. వెస్టిండీస్ కూడా పటిష్టంగా మారింది. ఈ మెగా టోర్నీలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన జట్టుగా వెస్టిండీస్ ఉంటే.. ఆ జట్టు కంటే 3 సిక్స్‌ల తక్కువతో రెండో స్థానంలో టీమిండియా ఉంది.అయితే బలబలాల పరంగా టీమిండియానే హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. విండీస్ కంటే భారత బౌలింగ్ విభాగం బలంగా ఉంది. మిస్టరీ స్పిన్‌తో పాటు వరల్డ్ క్లాస్ పేస్ బౌలర్లు ఉన్నారు. అయితే తమదైన రోజున విండీస్ ఆపడం ఎంత పెద్ద




జట్టుకైనా కష్టం.ఈ కీలక పోరుకు టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రత్యర్థి జట్ల ఆఫ్ స్పిన్ మంత్రానికి చెక్ పెట్టేందుకు సంజూ శాంసన్ బరిలోకి దించుతూ టీమిండియా మేనేజ్‌మెంట్ రచించిన వ్యూహం ఫలించింది. దాంతో సంజూ, అభిషేక్ శర్మనే ఓపెనర్లుగా కొనసాగనున్నారు. ఇషాన్ కిషన్ ఫస్ట్ డౌన్‌లో ఆడనుండగా.. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ మిడిలార్డర్‌లో ఆడనున్నారు. జింబాబ్వే మ్యాచ్ తరహాలో టాప్-6 బ్యాటర్లు చెలరేగితే.. టీమిండియాకు తిరుగుండదు. శివమ్ దూబే, అక్షర్ పటేల్ లోయరార్డర్‌లో ఆడనున్నారు. బౌలింగ్‌లో విఫలమవుతున్న శివమ్ దూబేను తప్పించాలనుకుంటే రింకూ సింగ్ తుది జట్టులోకి వస్తాడు. కానీ ఈ సాహసం టీమిండియా చేయకపోవచ్చు.ఇక బౌలింగ్‌లో బుమ్రా సూపర్ ఫామ్ భారత్‌కు కలిసొచ్చే అంశం. అతనితో పాటు అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్‌తో కూడిన భారత బౌలింగ్ దాడిని ఎదుర్కోవడం వెస్టిండీస్‌కు పెద్ద సవాలే. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్, రింకూ సింగ్ బెంచ్‌కే పరిమితం కానున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అన్నప్రాసన, సీమంతం

**- అంగన్వాడి కేంద్రానికి అన్ని విధాల సహకరిస్తా: కార్పొరేటర్ సూర్య**





**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి28**
రామగుండం కార్పొరేషన్ పరిధి 41వ డివిజన్ లో రామగుండం ప్రాజెక్టు సిడిపిఓ అలేఖ్య, డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడి సెంటర్లో సీమంతం ,అన్నప్రాసన ,అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ అలేఖ్య, కార్పొరేటర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల అంగన్వాడి సెంటర్ లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి దోహదపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. అలాగే కడుపుతో ఉన్నవారు అంగన్వాడి సెంటర్ కి వచ్చి సెంటర్లో భోజనం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఎక్కువగా అంగన్వాడి సెంటర్ కి రావడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఒక మంచి వాతావరణంలో అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లను ఈ సందర్భంగా వారికి అభినందనలు చెబుతూ మరింత మంది విద్యార్థులు చేరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి కావాల్సిన ఏ అవసరమైన నా దృష్టికి తీసుకువస్తే కౌన్సిల్లో మాట్లాడి మంజూరి చేయించే బాధ్యత నాదేనని సూర్య తెలిపారు. ఒక మంచి వాతావరణంలో శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం జరగడం చాలా సంతోషంగా ఉందని మున్ముందు మరిన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జమున, శిరీష, ఎన్జీవో లిటిల్, మార్కపురి ప్రసన్న లక్ష్మీ, అంగన్వాడి టీచర్లు ఎస్.జయసుధ, కే.అరుణ, కే.భాగ్యలక్ష్మి, కే.మల్లేశ్వరి, ఎస్. స్వరూప, తల్లులు కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# డిఫెన్స్ డ్రైవింగ్ తో యాక్సిడెంట్ కు బ్రేక్: సిపి అంబర్ కిషోర్ ఝా

**- ప్రాణం విలువైనది & రోడ్డు భద్రత నియమాలు పాటించండి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి28**
రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలనే లక్ష్యంతో "అరైవ్ అలైవ్" రెండో విడత కార్యక్రమంలో భాగంగా వాహనదారులు ప్రజల్లో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచేందుకు గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ట్రాఫిక్ పోలీసుల సహకారంతో గోదావరిఖని సింగరేణి విటిసి కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల్లో ముఖ్యంగా యువత, డ్రైవర్లలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం పోలీసుల బాధ్యత అని, అయితే శాశ్వత మార్పు రావాలంటే ప్రతి వాహనదారుడు తన మనసులోనే ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలనే సంకల్పం చేసుకోవాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకుని జాగ్రత్తగా వాహనం నడిపితే సుమారు 80శాతం వరకు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. తాగి వాహనం నడపడం చిన్న తప్పు కాదని, అది తమ కుటుంబానికే కాక ఇతర కుటుంబాలకు కూడా అపార నష్టం కలిగించవచ్చని హెచ్చరించారు. ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదని, ప్రాణం ఉంటేనే అన్నీ సాధ్యమని అన్నారు. రహదారి భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రమాదంలో తప్పు ఎవరిదన్నది కంటే, దాని వల్ల రెండు కుటుంబాలు ఇబ్బందులు పడతాయని గుర్తుంచుకోవాలని సూచించారు. సమాజ అవగాహనతో అందరూ కలిసి రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, రోడ్ సేఫ్టీ పెద్దపల్లి జోన్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ రమేష్‌బాబు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ మనోహర్, ట్రాఫిక్ ఎస్ఐ హరీష్ శేఖర్, విటిసి ప్రిన్సిపల్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అపోలో ఈ-స్టోర్‌ను ప్రారంభించిన ఉపాసన

**-తెలంగాణలో అపోలో ఫార్మసీ వెయ్యి స్టోర్ల మైలురాయి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (అక్షర వేదం) :**
భారత దేశంలో అతిపెద్ద ఫార్మసీ నెట్‌వర్క్ 'అపోలో ఫార్మసీ' తెలంగాణాలో తన 1,000 వ స్టోర్ మైలురాయిని చేరుకుందని అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని కొణిదెల తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను ఉపాసన కొణిదెల ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణలోని 33 జిల్లాల్లో అపోలో ఫార్మసీ తన కార్యకలాపాలను విస్తరించిందని తెలిపారు. రిటైల్, డిజిటల్, సప్లై చైన్ విభాగాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తోందన్నారు. ఈ నెట్‌వర్క్ ద్వారా 50 వేలకు పైగా నాణ్యమైన మందులు, ఇతర వెల్నెస్ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 25 లక్షల మంది 24/7 వినియోగదారులు ఉన్నారని తెలిపారు. ప్రాంతీయ నెట్‌వర్క్, సమగ్ర సరఫరా వ్యవస్థతో అపోలో ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లు అందిస్తోందని వివరించారు. రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అపోలో ఓమ్నీ ఛానల్ ప్లాట్‌ఫారమ్ 'అపోలో 24/7' ద్వారా ప్రజలు తమ ఇంటి వద్దే సమగ్ర వైద్య సేవలను పొందవచ్చనని తెలిపారు. అపోలో వైద్యులతో టెలీ-కన్సల్టేషన్లు(వీడియో కాల్ ద్వారా సలహాలు), డయాగ్నస్టిక్ సేవలు, ప్రత్యేక ఇన్సూరెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# బోడుప్పల్లో "షి" రైజ్ సీజన్ 2 ఎగ్జిబిషన్ సేల్

**పాల్గొన్న సింగిరెడ్డి పద్మా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్.**

**శ్రీ తిరుమల పద్మావతి గార్డెన్లో రెండు రోజులపాటు ఎగ్జిబిషన్ సేల్**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: ఫిబ్రవరి 28,**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శ్రీ తిరుమల పద్మావతి గార్డెన్ లో "షి" రైజ్ సీజన్ 2 ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సిస వెంకటేష్ గౌడ్, బుక్యా సుమన్, బి ఆర్ ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్, పలువురు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 28, మార్చి01 తేదీలలో ఎగ్జిబిషన్ సేల్ కొనసాగుతుందని, మహిళలు, చిన్నారులకు, సకుటుంబ సమేతంగా అందరికీ నచ్చే, అందరూ మెచ్చే అధునాతన డిజైన్లలో అన్ని రకాల వస్త్రాలు, దుస్తులు, సాంప్రదాయ వంటకాలు, గృహ ఉపకరణాలు అన్ని సరసమైన ధరలలో ఒకేచోట లభిస్తాయని ఈ అవకాశాన్ని బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

# ప్రయాణాల్లో నోటి పరిశుభ్రతను విస్మరించొద్దు

**–పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా**



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (అక్షర వేదం) :**
ప్రజలు తమ ప్రయాణ సమయంలో నోటి పరిశుభ్రతను కాపాడుకోవడం ఎంతో ముఖ్యం అని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా(ఎండిఎస్, పీహెచ్డీ) శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ 40 శాతం కంటే ఎక్కువ మంది ప్రయాణంలో రోజుకు కనీసం ఒక్కసారైనా పళ్ళు తోముకోవడం మానేస్తారని తెలిపారు. ఇది విమానాలలో నిర్జలీకరణం లాలాజల ఉత్పత్తి తగ్గడానికి దారితీస్తుందని తెలిపారు. తద్వారా నోటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని పరిశోధనలో తేలినట్లు చెప్పారు. ఐడిఎ గుర్తింపుతో పుదీనా, లవంగం, కర్పూరం వంటి ఆయుర్వేద మూలికలు గల డాబార్ రెడ్ టూత్ పేస్ట్ వాడటం వల్ల ఈ మార్పులను ఎదుర్కోవడంలో ప్రభావవంతంగా ఉంటాయని తెలిపారు. ఎంత అలసిపోయినా రాత్రి పూట బ్రష్ చేయడం మరువద్దని సూచించారు.

# శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వైపు విద్యార్థులు దృష్టి సారించాలి: నగర మేయర్ మహంకాళి స్వామి

**ఆపిల్ కిడ్స్ స్కూల్ లో ఘనంగా సైన్స్ డే వేడుకలు..**



**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి28**
రామగుండం కార్పొరేషన్ పరిధి కళ్యాణ్ నగర్ లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల పరిశోదాత్మక వైజ్ఞానిక కళా ఆకృతులు ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా హాజరైన నగర మేయర్ మహంకాళి స్వామి చిన్నారులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గాలి సునీత రవి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో నగర మేయర్ మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని, సమాజంలో వస్తున్న ఆధునిక సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ఎప్పటికప్పుడు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని మూఢ నమ్మకాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని భవిష్యత్తులో ఆపిల్ కిడ్స్ పాఠశాలలో చదివామనే భావన ఎప్పటికీ గుర్తుండిపోయేలా సమాజంలో మంచి పేరు నిలిపే గుర్తింపు వచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు, ఎస్ ఐ వీర శేఖర్, కార్పొరేటర్లు చిదురాల నాగరాజు నాయకులు రాజేందర్, గాంధీ సార్, పాఠశాల ఇంచార్జ్ లు అరుణ, ఫర్జాన, సుస్మిత, ఉపాధ్యాయినులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రొ.డి.కరుణాసాగర్ కు సర్ సి.వి రామన్ ఎక్సలెన్స్ అవార్డు-26 ప్రధానం




**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (అక్షర వేదం) :**
విజ్ఞానమే నా మతం, జీవితాంతం దానినే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన ఘని సర్ సి.వి.రామన్ అని, ఓయూ మాజీ రిజిస్టర్, భౌతిక శాస్త్ర సీనియర్ ప్రొ.వై.సీ.వేణుధర్ అన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) ఆధ్వర్యంలో శనివారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి, ఓయూ మాజీ వైస్ ఛాన్స లర్ ప్రొ.సత్యనారాయణ మాట్లాడుతూ సైన్స్ అనేది మన దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన అంశమని అన్నారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్రం నుంచి భౌతిక శాస్త్రంలో ఒక్కరికి ఇచ్చే సర్ సి.వి.రామన్ ఎక్సలెంట్ అవార్డు-26ను గత 35 ఏళ్లుగా భౌతిక శాస్త్ర రంగంలో అపారమైన సేవలు అందించి ఎన్నో ప్రశంసలను అందుకుని యూనివర్సిటీలో సీనియర్ ఫిజిక్స్ ప్రొఫెసర్ గా, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ప్రిన్సిపాల్ గా సేవలందిస్తున్న ప్రొ.డి.కరుణాసాగర్ కు అందజేశామని తెలిపారు. తెలంగాణ జోనల్ కో-ఆర్డినేటర్ ఆఫ్ సైన్స్ ప్రొ.బి.ఎన్.రెడ్డి, కేయూ మాజీ వైస్ ఛాన్స లర్ ప్రొ.ఆర్.సాయన్న, ఓయూ మాజీ ఫిజిక్స్ అధిపతి ప్రొ.జె.శివకుమార్, ప్రొ.పి.రమ, ఓయూ అడ్మిషన్స్ జాయిన్ డైరెక్టర్ డా.మహమ్మద్ అలీ, హైకోర్టు న్యాయవాది మహమ్మద్ అక్తర్ షరీఫ్, ఫిజిక్స్ విభాగం అసోసియేట్ ప్రొ.డా.సాధన తదితరులు పాల్గొని ప్రొ.కరుణాసాగర్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. టీసీసీ కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య పాల్గొని ప్రసంగించారు.

## మున్సిపల్ కమిషనర్ కు సన్మానం



**అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 28:**
మెట్ పల్లి పదవీ విరమణ సందర్భంగా మున్సిపల్ క మిషనర్ టి. మోహన్ ను 25వ వార్డు కౌన్సిలర్ అస్త్ర ఫర్వీన్ జావిద్ సన్మానించి స త్కరించారు. ఈ సందర్భం గా హృదయపూర్వకంగా అ భినందించి పదవీ విరమణ తర్వాత ఆయన జీవితం సంతృప్తికరంగా ప్రశాంతం గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మైలారపు లిం బాద్రి వైస్ చైర్మన్,వైస్ ఛైర్మన్ ఓంకారి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు సన్మానం



**అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 28:**
బంటు పేట మాల సంఘం బంటు పేట యువసేన అ ధ్యక్షులు బిట్లుగు కార్తిక్ ఆ ధ్వర్యంలో మెట్ పల్లి ము న్సిపల్ చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తొ ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా చైర్మన్ కి బంటు పేట కాలనీలో వాట ర్ ,సిసి రోడ్డు లు,మురికి కా లువల సమస్యను వివరిం చి చెప్పడం జరిగింది. చైర్మ న్ స్పందించి వార్డ్ సమస్య లను త్వరలో పరిష్కారం చే స్తాన ని అన్నారు. ఇదే తరు ణంలో 26,19వ వార్డు కౌన్సి లర్ లను బొడ్ల రమేష్,బొడ్ల ఆనంద్ ను మైలారపు రా ము నుకూడా ఘనంగా స న్మానించారు. ఈ కార్యక్రమం లో కారం నరేష్,బోలుమల్ల సుమన్, సోగల మల్లేష్ జం గం విజయ్, కంబ అశోక్, దోగేరీ హైందవ్ పాల్గొన్నా రు.

# చట్టాలపై అవగాహనతోనే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు

**సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**



**అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 28:**
చట్టాలపై అవగాహనతోనే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవి ష్యత్తు ఉంటుందని సీనియ ర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ ఆ ధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, టీనేజ్ దశలోనే ప్ర తి విద్యార్థి జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్ తో పాటూ పొక్సో యాక్ట్ , ఐటి యాక్ట్, మోటర్ వెహికిల్ యాక్ట్ లాం టి చట్టాలను కూడా అధ్య యనం చేయాలని సూచిం చారు. పిల్లలకు,విద్యార్థులకు చట్టాలు ఏంటి అంటే కు దరదని హెచ్చరించారు. చ ట్టాలు అతిక్రమిస్తే శిక్షలు త ప్పవని అన్నారు. అనంత రం డ్రగ్స్ నియంత్రణ పై వి ద్యార్థులు ప్రదర్శించిన నాటి క అలరించింది. అనంతరం న్యాయమూర్తిని ఉపాధ్యా య బృందం శాలువా కప్పి సన్మానించారు. ఈ సదస్సు లో బార్ అసోసియేషన్ అ ధ్యక్షులు కంతి మోహన్ రె డ్డి, ప్రధాన కార్యదర్శి పసు నూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షు లు తోగిటి రాజశేఖర్, రిటె యినర్ లాయర్ నల్ల రాజేం దర్,న్యాయవాదులు కోట గిరి వెంకట స్వామి, ఓగుల పు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, తెడ్డు ఆనం ద్, ఆకుల సురక్ష, ఆకుల మానస, గురిజెలా గోపి, సా మ అనిరుద్, తలారి రాజశే ఖర్, బాస రాములు, ద్యావ ని సత్య నారాయణ, గడ్డం ప్రశాంత్ రెడ్డి, తరి పురుషో త్తం, ప్రధాన ఉపాధ్యాయు లు నారాయణ, ఉపాధ్యా యులు సవిత, శారద, రవీం దర్, మోహన్, సురేష్, నవీ న్, దామోదర్, లక్ష్మి నారా యణ, రాజేంద్రప్రసాద్, హ రిప్రసాద్, జ్ఞానేశ్వర్ ఉన్నా రు

## విద్యార్థులకు విద్యతో పాటు,పౌష్టిక ఆహారం

# ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర వేదం,భీమారం, ఫిబ్రవరి 28**
మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి,విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తరగతి గదులు, వంటశాల, విద్యా బోధన తీరు, పరిసరాల పరిశుభ్రత, పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం మెనూ ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, విద్యారంగ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు తయారుచేసిన మట్టి ఆకృతులను పరిశీలించారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇంటి నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందారం ప్రభుత్వ పాఠశాలలో

# జాతీయ సైన్స్ దినోత్సవం




**అక్షర వేదం, జైపూర్, ఫిబ్రవరి 28**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్ సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శని వారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ నాగరికత విజ్ఞానంతోనే అభివృద్ధిని సాధించిందన్నారు. విద్యార్థి దశ నుండే కొత్త ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. సాంకేతిక వైజ్ఞానిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని వాటిని మానవ అభివృద్ధికి వినియోగించే విధంగా సాంకేతిక జ్ఞానాన్ని వినియోగించాలన్నారు. శాస్త్రవేత్తల కృషి ఫలితంగానే ఈరోజు మనం ఎన్నో సౌఖ్యాలను అనుభవిస్తున్నామని, నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి వినూత్న ప్రయోగాలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, సైన్స్ ప్రయోగాలు, రంగవల్లి, డ్రాయింగ్ తదితరు అంశాల మీద పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రయోగశాలలోని నమూనాలను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఎం. రమేష్, కె.రమేష్ బాబు, పి. మంజులతో పాటుగా కె .రమాదేవి, ఏం విజయలక్ష్మి, ఎం.సత్తిరెడ్డి, బి. నవీన్ కుమార్, జి. సంధ్యారాణి, ఎన్. పద్మ, జి రవీందర్, కె. కనకయ్య, అరుణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్.సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల అలంకరణతో నివాళులర్పించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# విద్యుత్ సమస్యకు పరిష్కారం

**పీర్జాదిగూడలోని శ్రీ సాయి రామ ఆర్టీసీ కాలనీ లో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు. విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి.**



అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: ఫిబ్రవరి 28, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్ లో, శ్రీ సాయిరామ ఆర్.టి.సి కాలనీలో దీర్ఘకాలంగా నెలకొన్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కాలనీవాసులు మరియు నాయకుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొని ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో, ఇప్పుడు అత్యాధునిక పద్ధతిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనివల్ల విద్యుత్ సరఫరా 3-ఫేస్ కు కన్వర్ట్ చేసారని , కాలనీలో లో-వోల్టేజ్ సమస్యలు ఇకపై ఉండవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, విద్యుత్ శాఖ అధికారులు డీఈ లింగయ్య,ఏడీ విజయ్ కుమార్ రెడ్డి,ఏఈ సత్యనారాయణ రెడ్డి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ రావు, లైన్ మెన్ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్ సురేందర్, వెంకటేష్, కాంట్రాక్టర్లు రవి, నరేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు ప్రతీక్ ప్రేమ్ రాజ్, రమేష్, శ్రీకాంత్, కాశీనాథ్, ప్రసాద్, మల్లయ్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వేంపేట్ గ్రామంలో సీసీ కె మెరాల ఏర్పాటు

**- దొంగతనాల కట్టడికి పటిష్ట చర్యలు**



అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 28: మండలంలోని వేంపేట్ గ్రా మంలో శాంతిభద్రతల పరి రక్షణే ధ్యేయంగా గ్రామ పం చాయతీ మరియు గ్రామాభి వృద్ధి కమిటీ సంయుక్త ఆ ధ్వర్యంలో నూతనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశా రు. గతంలో ఏర్పాటు చేసిన కెమెరాలు సాంకేతిక కారణా ల వల్ల పనిచేయకపోవడం, ఈ మధ్య కాలంలో దొంగల భయం పెరగడంతో పోలీసు శాఖ అప్రమత్తం చేశారు. పోలీసుల సూచనల మేరకు గ్రామంలోని ప్రధాన కూడ ళ్లు, వీధుల వెంబడి అత్యా ధునిక సీసీ కెమెరాలను బి గించారు.

ఈ పనులను స ర్పంచ్ గోరుమంతుల ప్రవీ ణ్ కుమార్, ఉపసర్పంచ్ అ ల్లూరి సురేందర్ రెడ్డి, గ్రామా భివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎలేటి వినోద్ రెడ్డి,క్యాషియ ర్ బండారి సంతయ్య, ము స్కు శేఖర్ రెడ్డి లు దగ్గరుం డి పర్యవేక్షించారు. కెమెరా ల అమరిక, వాటి కవరేజీని పరిశీలించి, నాణ్యమైన ని ఘా వ్యవస్థను వెంపేట గ్రా మంలో అందుబాటులోకి తె చ్చారు. ఈ సందర్భంగా స ర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామస్తుల భద్రత మాకు అ త్యంత ప్రాధాన్యత అని, దొంగతనాల నివారణకు అసాంఘిక కార్యకలాపాల ను అరికట్టడానికి ఈ సీసీ కె మెరాలు ఎంతో దోహదపడ తాయని తెలిపారు. పోలీ సుల సూచనలతో గ్రామాన్ని సురక్షితంగా మార్చేందుకు గ్రామ కమిటీ సహకారంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయన పేర్కొన్నారు. గ్రా మంలో సీసీ కెమెరాలు ఏ ర్పాటు చేయడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇటు సర్పంచ్ ప్రవీణ్ కుమా ర్ ని అటు అధికారులను అ భినందించారు

# మెట్ పల్లి లో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 28: మెట్ పల్లి మేరు సంఘం ఆ ధ్వర్యంలో టేలర్స్ డే వేడు కలు ఘనంగా జరిగింది. మే రు సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో నూతన మున్సిపల్ చైర్మన్ మైలార పు లింబాద్రి ,వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు సంఘ అధ్యక్షులు రామగిరి సత్యం లు కేక్ కట్ చేసి టై లర్ డేను ఘనంగా నిర్వ హించారు. అనంతరం ము న్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ మే రు సంఘానికి కులవృత్తులు గా టేలర్ గా పనిచేస్తున్న వారికి ప్రభుత్వపరంగా తన వంతుగా సహాయ సహకా రాలు ఎల్లవేళలా అందిస్తాన ని మున్సిపల్ పరిధిలో కు ట్టు మిషన్ వారికి మెప్మా స హకారంతో రుణాలు అంద జేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలార పు లింబాద్రి ,వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్ లు బత్తుల నరేష్, మసుల ప్రవీ ణ్ ,పందిరి రమేష్, ధర్మపురి వేణు,సంఘ అధ్యక్షులు రా మగిరిసత్యం, దేవరకొండ వి ష్ణు, మాడిశెట్టి అంజయ్య, టేలర్ సంఘం అధ్యక్షులు బర్ల నరసయ్య, శ్రీరామ్ ప్ర భు,ఈశ్వర్, విజయ్, రమే ష్,రవి ,కార్తీక్ ,రాజు, శ్రీను, లింబాద్రి ,తదితరులు సం ఘ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు.




అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: ఫిబ్రవరి 28, శ్రీ చైతన్య పాఠశాలలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శన ఏర్పాటు చేశారు. భారత భౌతిక శాస్త్రవేత్త అయిన సర్ సి.వి. రామన్ ప్రభావాన్ని సైన్స్ యొక్క గొప్ప తనాన్ని ప్రాజెక్టుల రూపంలో విద్యార్థులు ఎంతో చాకచక్యంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రాజెందర్ విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యం గురించి తెలుపుతూ ఎ.జి. యమ్ రెహమాన్ అలి అకడమిక్ కో ఆర్డి నేటర్స్ డి. రమేష్ తులసి, ప్రిసిపల్ ఎ. రాజెందర్, డీన్ ఆర్. దీపక్,సి. బ్యాజ్ ఇంచార్ట్ నరేష్, ప్రైమరీ ఇంచార్జ్ రేఖాసాయి, సైన్స్ బోధన ఉపాధ్యాయులు మరియు ఉపాద్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు. విధ్యార్థులు చేసిన ప్రాజెక్టు ప్రదర్శనలను తల్లిదండ్రులు అభినందించారు.

# మంచిర్యాల... 

# మందమర్రి మండల్ ఎంపిఓ రోడ్డు ప్రమాదంలో మృతి



అక్షర వేదం,మందమర్రి, ఫిబ్రవరి 28 మంచిర్యాల జిల్లా మందమర్రి మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) ముల్కల్ల సత్యనారాయణ రెడ్డి డ్యూటీ నిమిత్తం మందమర్రి వెళ్ళుటకు ఈ రోజు ఉదయం 10:30 గంటలకు రామ్ నగర్ లో ఇంటి నుంచి బయటకు వెళ్లిన 5 నిమిషాలు తర్వాత మంచిర్యాల ఐబీ చౌరస్తాలో బట్టి భీములు, తండ్రి పోచయ్య, కొంపల్లి, నెన్నెల్ మండలం అను లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి బైక్ మీద వెళ్తున్న ఎంపీవో ని వెనుక నుండి గుద్దటం వలన ఎంపీవో తీవ్ర గాయాలపాలై మరణించడం జరిగింది. ఎంపీవో మరణవార్త తెలుసుకొని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి అతని మరణం పట్ల జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వరరావు, బెల్లంపల్లి మంచిర్యాల డి ఆల్ పి ఓ లు సతీష్, ధర్మరాణి, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది మంచిర్యాల జిల్లా మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపు రావు,సఫ్దర్ అలీ,అజ్మత్ అలీ, శ్రీనివాస్,అనిల్ కుమార్, ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం, ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలియజేయడం జరిగింది.

# మహాముత్తారం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్ దినోత్సవం వేడుకలు



అక్షర వేదం/మహాముత్తారం, ఫిబ్రవరి 28: మహాముత్తారం మండలం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత ప్రముఖ శాస్త్రవేత్త సి.వి రామన్ గారి రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు..

ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు సురేందర్ గారు అధ్యక్ష వహించి సైన్స్ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. విద్యార్థులకు శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు. శాస్త్రీయ ఆవిష్కరణలు. సైన్స్ మన దైనందిన జీవితంలో ఉన్న పాత్ర గురించివివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులకు చేసిన వివిధ శాస్త్రీయ నమూనాలు ప్రాజెక్టులు అందరిని ఆకట్టుకున్నాయి. సౌరశక్తి,పర్యావరణ పరిరక్షణ,నీటి సంరక్షణ వంటి అంశాలపై ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే క్విజ్ వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల యజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ , సైన్ టీచర్స్ దేవుసింగ్ ,మంజుల ఉపాధ్యాయులు ప్రకాష్. రాంసింగ్, జయమధుకర్. రఘుపతి. పాల్గొన్నారు.

# వైభవంగా ఇటిక్యాల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





అక్షర వేదం రాయికల్ ఫిబ్రవరి 28, రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శనివారం రోజున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం పండితులు కల్యాణాచార్యులు రామకృష్ణచార్యులు, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి తులాభారం నిర్వహించారు.. గ్రామ ప్రజల సౌజన్యంతో భక్తులందరికీ మహా అన్నదానం నిర్వహించారు.

స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవల్లి సేవా సమితి 15 మంది సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, రఘునాథ్, సామల్ల వేణు, శ్రీనివాస్, చిన్న లింబాద్రిగౌడ్, లక్ష్మయ్య, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ



అక్షర వేదం,మంచిర్యాల , ఫిబ్రవరి 28, మంచిర్యాల జిల్లా రాజస్వ మండల అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పని చేసిన పి.చంద్రయ్య పదోన్నతి పై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా విధులు నిర్వహిస్తున్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**అక్షర వేదం రాయికల్ ఫిబ్రవరి 28,**
రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో నేషనల్ సైన్స్ డే అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అందరూ వివిధ రకాలైన ఎగ్జిబిట్స్ నీ తయారుచేసి వాటియొక్క వర్కింగ్ ప్రొసీజర్ ని చాలా అద్భుతంగా వివరించడం జరిగింది. ముఖ్యంగా న్యూటన్ మూడవ నియమం అనుసరించి పనిచేసే రాకెట్ లాంచ్ చూపరులను అత్యద్భుతంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ భారత శాస్త్రవేత్త, వైద్యుడు సర్ సి.వి. రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' గౌరవార్థం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశం 'జాతీయ సైన్స్ దినోత్సవం'జరుపుకుంటుంది. సైన్స్ మన జీవితాలపై చూపిన ప్రభావాన్ని గుర్తుచేసేందుకు ఈ నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారు. 'రామన్ ఎఫెక్ట్' 1928 ఫిబ్రవరి 28వ తేదీన అమల్లోకి వచ్చింది. అందుకే ఈ చారిత్రాత్మక దినోత్సవాన్ని స్మరించుకునేందుకు ఈ రోజును పాటిస్తారు. విద్యార్థులు సైన్స్‌ను చదవడానికి, ఆ రంగం పట్ల ఆసక్తిని పెంచుకోవడానికి ఈ రోజును జరుపుకుంటారు. ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుతుంటారు. 2025 వ సంవత్సరంలో "వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత" థీమ్‌తో ఈ



జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారు.' రామన్ ఎఫెక్ట్' లేదా 'రామన్ స్కాటరింగ్' ప్రకారం. ఒక కాంతి పుంజం పారదర్శక పదార్థం గుండా వెళ్ళినప్పుడు.. అది చెల్లాచెదురుగా వెళ్లి.. ఆ పదార్థం యొక్క పరమాణు నిర్మాణం గురించి సమాచారాన్ని వెల్లడిస్తుంది. ఈ ఆవిష్కరణ సి.వి. రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని గెలుచుకోవడానికి దారితీసింది. ఈ ఆవిష్కరణ తర్వాత భారత ప్రభుత్వం సి.వి రామన్‌ను దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించింది.ప్రతి సంవత్సరం ఈ ఆవిష్కరణ వార్షికోత్సవం నాడు. భారత ప్రభుత్వం శాస్త్ర రంగానికి గణనీయమైన కృషి చేసే శాస్త్రవేత్తలకు బహుమతులు అందజేస్తుంది. జాతీయ శాస్త్ర దినోత్సవ వేడుకలు, శాస్త్ర సాంకేతిక రంగంలో రామన్ ముఖ్యమైన ఆవిష్కరణలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మానవ సంక్షేమం కోసం సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించే రోజుగా ఉండటమే కాకుండా, ఈ రోజు కొత్త సాంకేతిక పరిజ్ఞానాల అమలు, సైన్స్ అభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించడానికి చొరవ తీసుకుంటారు.భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినంగా ప్రభుత్వం ప్రకటించింది. తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12వ ఏట మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఆ తర్వాత మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఆ సబ్జెక్టులో గోల్డ్ మెడల్ సాధించిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత ప్రముఖ శాస్త్రవేత్తగా ఎదిగారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత,విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్,రంజిత్,అప్సర్,వెంకటేష్, సంజన, రజిత, మంజుల ,శ్రీజ, స్రవంతి,సౌజన్య,కవిత, సాయి హర్ష, నిహారిక మమత అనూష తదితరులు పాల్గొన్నారు

# భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాల పిలుపు

- **వెంకటంపేటలో భక్తుల సహకారం కోరుతున్న అభివృద్ధి కమిటీ**



**చింతపల్లి, ఫిబ్రవరి 28 అక్షర వేదం**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటంపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణ పనులకు భక్తుల సహకారం కోరుతూ దేవాలయ అభివృద్ధి కమిటీ విరాళాల పిలుపునిచ్చింది.
గర్భగుడి, మండపం, ప్రాకారం తదితర నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి గ్రామస్తులు, భక్తులు తమ వంతు సహకారం అందించాలని కమిటీ సభ్యులు కోరారు. "ఒక రూపాయి విరాళం కూడా దేవుని సేవలో అమూల్యం" అని పేర్కొన్నారు.
విరాళాలు అందజేయదలచిన వారు సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి (9866123721), ఉపసర్పంచ్ ఈడబోయిన వెంకటయ్య (9441090823)లను సంప్రదించవచ్చని తెలిపారు. ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా జూలూరు శ్రీధర్ (9&

# టైలర్లకు సత్కారం -ప్రభుత్వానికి విజ్ఞప్తి

- **దేవరకొండలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 'టైలర్స్ డే'**



**దేవరకొండ, ఫిబ్రవరి 28 అక్షర వేదం**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలువురు టైలర్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టైలర్ల సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి, సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ టైలర్ వృత్తి సమాజంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం టైలర్లను ఆదుకునే విధంగా సబ్సిడీతో కూడిన రుణాలు అందించి వృత్తి అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. టైలర్ వృత్తిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు లేని అర్హులైన వారికి వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్, గడ్డం బిక్షమయ్య, కడారి బలరాం, పాత్లావత్ లక్ష్మణ్ నాయక్, టైలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం



**అక్షర వేదం/మహాముత్తారం, ఫిబ్రవరి28 :**
మహాముత్తారం మండలం కేంద్రంలో జరిగిన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. గ్రామపంచాయతీ అభివృద్ధి మరియు పరిపాలన పట్ల అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులందరికీ తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం పట్ల అధికారులు అవగాహన కల్పించడంతో పాటు కరదీపికలు అందజేశారు. అనంతరం వార్డు సభ్యులు అంతా కలిసి ట్రైనింగ్ అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రమేష్, టివోటిలు నీలం వేణు, దేవేందర్, నరేష్, శరత్, మండలంలోని వివిధ గ్రామా పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఐదో వార్డు ప్రజల సౌకర్యార్థం ఆఫీస్ ఏర్పాటు



**అక్షర వేదం/ మంథని, ఫిబ్రవరి 28:**
మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు పరిధి కూచిరాజ్ పల్లి, గంగాపురి,గొల్లగూడెం,శ్రీరామ్ నగర్ ప్రజల సౌకర్యార్థం వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి శనివారం రోజున ఆఫీసును ఏర్పాటు చేయడం జరిగింది..

# వాణి హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**అలరించిన రోబోలు, సైన్స్ ప్రాజెక్టులు**
**పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత పృధ్విరాజ్**

**బచ్చన్నపేట పిబ్రవరి 28(అక్షరవేదం)**
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని వాణి హై స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత పృద్విరాజ్, అన్నారు.
జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి.ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రోబోలు నిలిచాయి. చిన్నారులు రోబోల పనితీరును వివరిస్తుంటే చూసేందుకు వచ్చిన వారు ఆశ్చర్యపోయారు.
రోబోలతో పాటు కృత్రిమ వాషింగ్ మిషన్, బయో గ్యాస్ ప్లాంట్ వంటి సుమారు 50 రకాల సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి మురిసిపోయారు. చదువుతో పాటు ఇలాంటి ప్రయోగాత్మక విద్యను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని




అభినందించారు.
పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత పృద్విరాజ్, మాట్లాడుతూ..విజ్ఞానం అంటే కేవలం తరగతి గదికి పరిమితమయ్యేది కాదు అది ప్రశ్నించే స్వభావం మరియు అన్వేషించే ప్రక్రియ. అందుకే మేము గత ఏడాది నుండే రోబోటిక్ సైన్స్ను ప్రవేశపెట్టాం. సాధారణంగా బిటెక్ స్థాయిలో నేర్చుకునే అంశాలను మా పాఠశాలలో 5వ తరగతి నుండే బోధిస్తున్నాం. అందుకే ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు రోబోలను తయారు చేయగలుగుతున్నారు. అని గర్వంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాళ్లు స్వాతి, మౌనికతో పాటు ఉపాధ్యాయ బృందం షారూక్, బాబు, వినయ్, శశికళ, సంధ్య, పర్వీన్, స్వప్న, శ్రీలత, శ్వేత, హైమవతి, మరియు శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

# 11వ వార్డ్ లో జిల్లా పరిషత్ నిధులతో బోర్వెల్ మంజూరు.

**అక్షర వేదం/మహాముత్తారం, ఫిబ్రవరి28 :**
తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం గ్రామపంచాయతీలోని 11వ వార్డులో జిల్లా పరిషత్ నిధులతో బోర్వెల్ మంజూరు కాగా పనులు ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు మాడెం ప్రసాద్, 11వ వార్డు మెంబర్ కొండ లావణ్య సుమన్, నాయకులు కొండ రామచంద్రం, మంతెన వెంకటేష్, సతీష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

